# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024


## బాధితుడికి బాసటగా సీఎం సహాయ నిధి

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రిలోని గంగనపల్లికి చెందిన దాసరి శివాన్ష్‌కు రూ.2లక్షలు సీఎం సహాయ నిధి అందింది. శివాన్ష్ పేగు సంబంధిత సమస్యతో అనారోగ్యం పాలై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో తమ దీనస్థితిని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. బాధితులకు బాసటగా సీఎం సహాయ నిధి నిలుస్తోందని మంత్రి తెలిపారు. గురువారం స్వయంగా మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో బాధితుడి తండ్రికి రూ.2లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**

భావి ప్రధాని రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలఉు చేసిన శివసేన పార్టీ నేత సంజయ్ గైక్వాడ్‌పై చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి డిమాండ్ చేశారు. సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలు నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత రిమ్స్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహం వద్ద గైక్వాడ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్, అలీఖాన్, బండి జకరయ్య, పుల్లయ్య, సుశీల్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాజంపేట తెలుగుదేశంలో భగ్గుమన్న విబేధాలు

- అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత - కత్తెర కోసం బాల సుబ్రమణ్యం, జగన్ రాజు మధ్యే తోపులాట -పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

- వర్గపోరుపై అధిష్టానం సీరియస్ - తేల్చుకునేందుకు ఇరువర్గాలు రాయచోటి నుంచి పయనం - రింగ్ రోడ్డులో అడ్డుకున్న పోలీసులు



అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కత్తెర కోసం కుస్తీ



ఘర్షణ పడుతున్న సుగవాసి, జగన్ రాజు వర్గీయులు

**ప్రభుత్వ ఉన్నత లక్ష్యం రాజంపేటలో అధికార తెలుగుదేశం పార్టీలో ఉన్న విబేధాలు బజారున పడేలా చేసింది. అన్నం పెట్టే కార్యక్రమం తెలుగుతమ్ముళ్ల మధ్య ఉన్న విబేధాలతో భగ్గుమంది. వర్గపోరు పార్టీ పరువును మంటకలిపింది. అంతటితో ఆగకుండా బల ప్రదర్శన కోసం తేల్చుకునేందుకు రాయచోటి నుంచి ఇరు వర్గాలు బయలుదేరడం కొసమెరుపు. పోలీసుల రంగప్రవేశం చేసి ఇరువర్గాలను రాజంపేటకు వెళ్లకుండా నిలువరించారు. రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్‌గా ఎవరిని ప్రకటించకుండా పార్టీ అధిష్టాణం నాన్పుడు ధోరణి వల్లే పార్టీ పరువు బజారున పడిందని పార్టీలో వర్గాలు ఏర్పడేందుకు అధిష్టానమే కారణమని పార్టీ శ్రేణుల్లో తీవ్ర విమర్శలు బహిరంగంగానే వ్యక్తం అయ్యాయి.**

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణంలో ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం 6గంటలకు జరుగుతుందని పార్టీ సామాజిక మాధ్యమాల్లో ప్రకటన వెలువడింది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బాల సుబ్రమణ్యం, పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇరువురికి పార్టీ నాయకులు ఎవరి గ్రూపు నాయకులు తమ నాయకునికి స్వాగతం చెప్పారు. మొదట బాలసుబ్రమణ్యం అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు ముఖ ద్వారం వద్ద కట్టిన రిబ్బన్ వద్దకు చేరుకున్నారు. ఆయన ప్రక్కనే పార్టీ మహిళా నేత కుసుమకుమారి మరో వైపు గ్రామీణ అధ్యక్షుడు సుబ్బనర్సయ్య నాయుడు ఇంకోవైపు మాజీ అధ్యక్షుడు బాపనయ్య నాయుడులు ఉన్నారు. ఇంతలోపు జగన్‌మోహన్ రాజు అన్నా క్యాంటీన్ ప్రారంభించే ద్వారం రిబ్బన్ వద్దకు చేరుకున్నారు. ఆయనకు వెనుక ఆయన వర్గీయులు కత్తెర ఇచ్చారు. అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు కత్తెరతో కట్ చేయాలని జగన్‌మోహన్ రాజు ప్రయత్నించగా ఆ కత్తెరను పక్కనే ఉన్న బాల సుబ్రమణ్యం లాక్కున్నారు. పక్కన ఉన్న మరో నేత మేక నరసింహులు కూడ బాలసుబ్రమణ్యంకు మద్దతుగా కత్తెరను లాగేందుకు ప్రయత్నించారు. దీంతో పెనుగులాట జరిగింది. అనంతరం బాల సుబ్రమణ్యం లోపలికి చేరుకున్నారు. జగన్ రాజు లోపలికి వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా లోపల ఉన్న బాలసుబ్రమణ్యం వర్గీయులు తోశారు. దీంతో జగన్ రాజు వెనుక ఉన్న ఆయన వర్గీయులు కూడ తమ నేతను లోపలికి నెట్టారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరస్పరం తోసుకున్నారు. నువ్వేంత..అంటే నువ్వెంత అంటూ నినాదాలు చేశారు. ఎవరికి వారు తమ నాయకుల నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. దీంతో అన్నాక్యాంటీన్ ప్రాంతం రసాభాసగా మారింది. పోలీసులు రంగ ప్రవేశం చేసిన సద్దుమణగలేదు. ఇరువురు నేతలను ముఖ్య నాయకులను ఉంచి మిగతావారిని బయటకు పంపి అన్నాక్యాంటీన్ తలుపులు మూశారు. పెనుగులాటలో సుగవాసి బాలసుబ్ర మణ్యంకు స్వల్ప గాయమైంది. ఇరువర్గాల మధ్య ఘర్షణ విశయం తెలుసుకొని రాయచోటి నుంచి బాల సుబ్రమణ్యం వర్గీయులు బయలుదేరుతున్నట్లు ఫోన్లు వచ్చాయి. వెంటనే జగన్ రాజు వర్గీయులు కూడ రాజంపేటకు బయలుదేరేందుకు వాహణాల్లో సిద్ధమయ్యారు. ఈ విశయం రాజంపేట అన్నా క్యాంటీన్ ప్రాంగణంలో ఉన్న పోలీసు అధికారులు పసిగట్టారు. వెంటనే జిల్లా ఎస్పీకి సమాచారం అందించారు. వెంటనే ఎస్పీ ఆదేశాలతో రాయచోటి శివారులోనే ఇరువర్గాల వాహణాలు రాజంపేటకు రాకుండా పోలీసులు నిలువరించారు. అనంతరం డీఎస్పీ సుధాకర్ అన్నా క్యాంటీన్ వద్దకు చేరుకొని ఇద్దరు నేతలతో చర్చించారు. ఎవరికి వారు ఆధిపత్యం కోసం చేసిన అతి వల్ల పార్టీ పరువు రోడ్డున పడిందని పార్టీ నాయకులు బహిరంగంగా విమర్శించారు. అధిష్టాణమే ఇందుకు ప్రధాన కారణమని పార్టీ విధేయులు దుమ్మెత్తిపోశారు. దీనికి తోడు మంగళవారం రాజధానిలో జరిగిన నియోజికవర్గాల సమీక్షలో బాల సుబ్రమణ్యంకు పిలుపువచ్చింది. పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో భేటి అయ్యారు. అనంతరం స్థానిక పార్టీ గ్రూపుల్లో బాలసుబ్రమణ్యంను రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్‌గా నియమించారని పోస్టింగులు పెట్టారు. దీనికి తోడు గురువారం ఆయన రాజంపేటకు చేరుకున్న సంధర్భంగా ఆయన వర్గీయులు స్వాగత ఏర్పాట్లు, అభినందన కార్యక్రమం జోరుగా జరిగింది. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో పార్టీ ఎవరిని అసెంబ్లీ ఇంచార్జ్‌గా ప్రకటించలేదని పోస్టింగులు వెల్లువెత్తాయి. ఇలాంటి వన్ని అన్నా క్యాంటీన్ ప్రారంభ కార్యక్రమంలో రాజకీయ ఆధిపత్యానికి బల ప్రదర్శణగావేదికను ఇరువర్గాలు మలచుకున్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జరిగిన వ్యవహారంపై అధిష్టాణం సీరియస్ అయినట్లు తెలిసింది. ఏదిఏమైనా ఎన్నికలు ముగిసి మూడు నెలలు కావస్తున్న అధికారికంగా ఇంచార్జ్ వ్యవహారం తేల్చకపోవడం పట్ల అధిష్టాణంపై పార్టీ వర్గాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఇకనైన క్రమశిక్షణ కలిగిన పార్టీలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిష్టాణం నిర్ణయం ఉండాలని పార్టీ మంచిని కోరే నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా ఆకాంక్షిస్తున్నారు.

# పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

- అన్నక్యాంటిన్ పున:ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ, ఇన్‌ఛార్జిలు



**పులివెందుల రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రూ.15కే మూడు పూటలా భోజనాన్ని అందించే చర్యలో భాగంగా అన్నక్యాంటిన్ పున: ప్రారంభించడం జరిగిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పులివెందులలోని పాత జూనియర్ కాలేజి సమీపంలో ఉన్న అన్నక్యాంటిన్‌ను ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో రూపుదిద్దుకున్న అన్నక్యాంటిన్లను జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటిన్లను కొనసాగించడంలో మొండి వైఖరి ప్రదర్శించి వివిధ తరగతుల ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమైనా పునరుద్ధరణకు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడడంతో చంద్రబాబు ఆలోచనలో భాగంగా అన్న క్యాంటిన్‌లను తిరిగి అందుబాటులో తీసుకువచ్చారన్నారు. వైఎస్ఆర్‌సీపీ పాలనలో అన్నక్యాంటిన్ కేంద్రాలను ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందని, ప్రస్తుతం వాటన్నింటినీ స్వాధీనం చేసుకుని పాత పద్ధతిలో రూపుదిద్దుకుని పేదప్రజల ఆకలి తీర్చేందుకు సంసిద్ధమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌కు అర్జీల వెల్లువ

-పరిహారం అందేలా చూడాలి అని సబ్ కలెక్టర్‌కి విన్నపాలు

-పోయింది బారెడు-అందిండి జానెడు

-అన్ని విషయాలు క్లుప్తంగా విన్న సబ్ కలెక్టర్



**నందలూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

నందలూరు మండలంలో సబ్ కలెక్టర్ పర్యటన సందర్భంగా నవంబర్ 2021లో వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రజల నుండి అర్జీలు తీసుకున్న సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి.ప్రజలు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు.తాము చాలా నష్టపోయామని తమకు పరిహారం ఇచ్చింది కొంచం అని ఆమె ముందు వాపోయారు.ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు జరిగిన నష్టానికి వాటికి సంబంధించిన శాఖ అధికారులను పిలిచి పరిష్కార దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. మండలంలో ఏఆర్పటు చేసిన అని గ్రామాలలో ప్రజలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం జరుగుతుందని సభ్ కలెక్టర్ ప్రజలకు తెలియ జేశారు. ఇది వరకు నష్టపరిహారం అందిన వారికి తిరిగి ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ విషయం పై పూర్తిగా అధికారులతో మాట్లాడి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుండి గ్రాంట్ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమర్నాథ్, ఎంపిడిఓ సౌభాగ్యం, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుశీల్ కుమార్, విఆర్వోలు, విఆర్ఎలు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది

**జమ్మలమడుగు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



జమ్మలమడుగులో అన్నా క్యాంటీన్‌ను ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో పేదలకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 350, మధ్యాహ్నం 500, రాత్రి 200 మందికి జమ్మలమడుగు అన్నా క్యాంటీన్ నందు భోజన వసతి కల్పించామన్నారు. అన్నా క్యాంటీన్లలో ప్రతి పూట పేదవారికి రూ.5కే భోజనాన్ని అందిస్తామన్నారు జమ్మలమడుగు నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, సిమెంటు కర్మాగారం, మరియు సోలార్ ప్లాంట్లను త్వరలో ప్రారంభిస్తామన్నారు. టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.5కే నాణ్యమైన భోజనాన్ని పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామన్నారు. గురువారం రాత్రి ప్రారంభోత్సవం సందర్భంగా అన్నా క్యాంటీన్ కాంట్రాక్టర్ పుల్లారెడ్డి పేదలకు ఉచితంగా భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



విజయవాడ వరద బాధితులకు అఖిల భారత బ్రాహ్మణ ఉత్తర క్రియా పుణ్య ధామం సొసైటీ ఆధ్వర్యంలో 90వేల రూపాయలు విలువ చేసే వస్త్రాలు, నిత్యావసర వస్తువులను అందించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు సాతవెల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. సొసైటీ తరపున దాతల సహకారంతో 250చీరెలు, 300పంచలు, 250జాకెట్ పీసులు, 250టవల్లు, 20బియ్యం ప్యాకెట్లు, 25చక్కెర ప్యాకెట్‌లు, 100కిలోల కందిపప్పు, కూరగాయలను అందిచనున్నట్లు తెలిపారు. గురువారం రాత్రి సరుకులను విజయవాడకు తరలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ధనుంజయ శర్మ, ఆర్థిక కార్యదర్శి వెల్లాల నరసింహరావు, ఉపాధ్యక్షులు వెల్లాల కోదండరామ శర్మ, హరినాధ్ శర్మ, సుబ్బనరసయ్య శర్మ, ఎస్.లక్ష్మినారాయణ కుమార్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 116 రిజిస్ట్రేషన్లపై విచారణ

**దువ్వూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**

గత వైపాకా ప్రభుత్వంలో అసైన్‌మెంట్, చుక్కలు, ఇనాంల భూములకు సంబంధించి ఆయా రైతులకు పూర్తి హక్కులు కల్పించి విక్రయాలు కూడ చేసుకోవచ్చునని వైకాపా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండలంలో 6గ్రామాల్లో అసైన్డ్, చుక్కల భూములకు సంబంధించి దువ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 116రిజిష్టర్‌లు జరిగాయి, వాటిపై ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం విచారణ జరపవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో దువ్వూరు రెవెన్యూ అధికారులు సబ్ రిజిస్టార్ ఆఫీసులో రిజిష్టర్‌లు జరిగిన 116 వాటిపై ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. రిజిష్టర్లు జరిగిన సర్వే నెంబర్లకు సంబంధించి ఆర్ఎస్ఆర్ అసైన్‌మెంట్ భూమి అయితే ఎప్పుడు ఆ భూమి పంపిణి చేశారు, ఎవరు ఎవరికి అమ్మారు, భూమి ఖరీదు ఎంత ఉంటుందనే విశయాలపై నివేదిక తయారు చేస్తున్నారు. ఈ 116 రిజిష్టర్‌లపై పూర్తి విచారణ జరిపి రెండు, మూడు రోజుల్లో జిల్లా రెవెన్యూ అధికారులకు నివేదిక అందజేస్తారని తెలిసింది. ఇటువంటి రిజిష్టర్‌లపై జిల్లాలో అవకతవకలు జరిగాయనే ఉద్దశంతో వీటిపై విచారణ జరుపుతున్నారు.

## ఎంబీఏ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

**రాయచోటి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మొదటి ఏడాది ఎంబీఏ విద్యార్థుల కోసం స్వాగత్ 2కే 24 ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచవీడు పిరమిడ్ ధ్యాన క ఏంద్ర ఫౌండర్ సతీష్‌కుమార్, విశిష్ట అతిదిగా ఏఈఎం అకాడమీ సీఈవో డా.అహ్మద్‌బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా భారత దేశంలో యువత అధికమని క్రమశిక్షణ, అంకిత భావంతో లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని తెలిపారు. ఓరియంటేషన్‌లో పలు విషయాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు రూపొందించండి

**రాయచోటి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, విద్య, వైద్య తదితర రంగాల్లో 15 శాతం వృద్ధిరేటు సాధించేలా స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు జిల్లా, మండల స్థాయి ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిరభ్‌కుమార్ ప్రసాద్ స్వర్ణాంధ్ర 2047 జిల్లా, మండల స్థాయి ప్రణాళికల రూపకల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా శ్రీధర్ చామకూరి వివిధ శాఖల జిల్లా అధికారులు, డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, డీపీవో ధనలక్ష్మి, డ్వామా పీడీ మద్దిలేటి, డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలు

**ఖాజీపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషకాహార వారోత్సవాల సంధర్భంగా గురువారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జహరా బి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార విలువలను పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. మురికివాడల్లో నివసిస్తున్న గర్భిణీలు తమకు పుట్టబోయే బిడ్డ సంరక్షణ కోసం అంగన్వాడీల ద్వారా అందించే పోషకాహారాన్ని విధిగా తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారాన్ని అధిగమిస్తేనే పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి, జహరాబి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో అన్న క్యాంటిన్





**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 19( ప్రభాతవార్త):**

పట్టణంలోని మైదుకూరు రోడ్డులో గురువారం అన్న కేంటిన్‌ను టీడీపీ యువనే రితేష్‌కుమార్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 223 అన్న కేంటిన్లు ప్రారంభిస్తున్నారన్నారు. పేదలు ముఖ్యంగా పట్టణాలు, మండల ప్రాంతాలలో ఆకలితో ఉండకూడదని వారికి అతితక్కువ ధరకే సంపూర్ణ పోషణ కలిగిన ఆహారం అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న కేంటిన్ల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం 5 రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రాత్రి భోజనాలు అందించేలా ఏర్పాటు చేశారన్నారు. అక్షయ పాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్న కేంటిన్ల నిర్వహణ చేపట్టిందన్నారు. ఇందుకోసం నెలకు రూ.220 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. పేదలు ఎదుర్కొంటున్న కష్టాలపై చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయాన్ని పలువురు హర్షిస్తున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఉన్న అన్నాక్యాంటిన్లు ఉండగా 2019 అధికారంలోకి వచ్చిన వైసీపీ పేదలకు అన్న కేంటిన్లు రద్దుచేసి పేదల పట్ల తన చిత్తశుద్దిని నిరూపించారన్నారు. ఇప్పటికైనా పేదల ప్రబుత్వం తెలుగుదేశం పార్టీ అన్నవిషయాన్ని ప్రజలకు గుర్తుండిపోతుందన్నారు. అనంతరం పలువురికి భోజనాన్ని స్థానిక నాయకులను చేరి వడ్డించారు.మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు బొజ్జారోశన్న, వెంగళరెడ్డి, దాదాన భూపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, మిత్తికాయల రమణ, సుధాకర్‌రెడ్డి , బొమ్మన విజయ్, రాగిమాను ప్రతాప్‌కుమార్, కనమర్లపూటి ప్రసాద్, మస్తాన్‌బాబు, దద్దం వెంకటేశ్వర్లు, జనసేన మురళి, చిన్ని సుబ్బారావు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, కనమర్లపూటి సత్యనారాయణ, లక్షుమ్మయ్య , టింబర్‌డిపో జయరామయ్య,తో పాటు పలువురు టీడీపీ నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహిసేవపై అవగాహన ర్యాలీ

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**

తంబల్లపల్లె మండలంలో గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 పంచాయతీలలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఈఓఆర్డీ దిలీప్ కుమార్ నాయక్, ఏపీవో అంజనప్ప, ఏపీఎం గంగాధర్ ఆదేశాలతో స్థానిక కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మహిళా సంఘాలు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత, పచ్చదనం తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు.

## అక్రమంగా మద్యంను అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

రాజుపాళెం,సెప్టంబరు19,ప్రభాతవార్త.

మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో అక్రమంగా మద్యంను అమ్ముతున్న చీలి సుబ్బరాయుడు అనే వ్యక్తిని యస్ఐ కత్తి వెంకటరమణ గురువారం అరెస్టు చేసి అతని వద్ద నుండి 30 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.గ్రామాలలో ఎవరైనా అక్రమంగా మద్యంను అమ్ముతున్నతున్నట్లైతే వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని యస్ఐ హెచ్చరించారు.



## జ్యోతి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

సిద్దవటం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం జ్యోతి ఇసుక డంపింగ్ యార్డు నుంచి జోరుగా ప్రతి రోజు ఇసుక మాఫియా అడ్డగోలుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సిద్దవటం మండల తెదేపా అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి తన నివాసంలో గురువారం తెలపారు. ఈ సందర్భగా ఆయన జ్యోతి ఇసుక రవాణాపై మాట్లాడుతూ డంపింగ్ యార్డు ప్రారంభోత్సవంలో తనకు ఎలాంటి పిలుపు లేదని కేవలం వారి ఆదాయాల కోసం వైసీపీ నుంచి టీడీపీలోక వచ్చిన కొంత మందిని పిలిచి వారితో ఇసుక మాఫియా అడ్డగోలుగా చేస్తున్నారని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా ప్రజల్లో వ్యతిరేకత తెచ్చే విధంగా ఇసుక మాఫియా జరుగుతూ ఉందని అధికారులు ఇసుక డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు తనిఖీ చేయాలన్నారు.



## ఐఐటీ పరీక్ష ఫలితాలలో నలంద విద్యార్థుల ప్రభంజనం

సిద్దవటం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

స్థానిక నలంద ఉన్నత పాఠశాలలో అపెక్స్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఐటీ పరీక్ష ఫలితాలలో నలంద విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఏవో లక్ష్మణ స్వామి తెలిపారు. ఈనెల 13వ తేదీ జరిగిన ఐఐటీ పరీక్ష నందు 2వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 157 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు వరుసగా సి.యతీశ్వర్, ప్రదీప్, గంగన్న, రితీష్ యాదవ్, గంగామృత, శ్రీజిత, బిందు యాదవ్, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు అలియానూర్ కీర్తి, నిఖిలేష్, ప్రవీణ, నాగ సంతోష్, సాయి సుచరిత, సబిహా, ప్రవీణ్ ఉత్తమ ఫలితాలు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య అభినందించారు. అధ్యాపక బృందానికి సహకరించిన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



## మృతి చెందిన రైతు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కుప్పాల

సిద్దవటం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం బొగ్గుడివారిపల్లి గ్రామ పంచాయతీ పాలకొండ్రాయుని పల్లెలో రైతు కుప్పాల వెంకట సుబ్బయ్య(65) తన సొంత పొలంలో పంటకు నీరు పెట్టుకుంటుండగా ఒక్క సారిగా ఛాతి నొప్పి రావడంతో పొలంలో చనిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని గురువారం తెదేపా పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య పరామర్శించి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా సమీప బంధువు రైతు కుప్పాల వెంకట సుబ్బయ్య మృతి మా కుటుంబానికి తీరని లోటని చనిపోయిన రైతు కుటుంబానికి న్యాయం జరగేలా చూస్తానని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తెలిపారు.



## అభివృద్ధి పార్టీ కార్యకర్తలకు సుగవాసితోనే న్యాయం

సిద్దవటం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సుగవాసి బాల సుబ్రమణ్యం కేటాయించడం కార్యకర్తలకు శుభ పరిణామమని తెదేపా నేతలు ఆకుల పల్లె సుబ్బరాయుడు ఎద్దుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఓటమి చెందిన వ్యక్తులకే ఇన్‌ఛార్జిగా ప్రకటించడం తెదేపాలో ఎప్పటి నుంచో వస్తున్న ఆనవాయితీ అని తెలిపారు. సుగవాసి బాల సుబ్రమణ్యం కుటుంబం ఉమ్మడి కడప జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న కుటుంబమని అలాంటి కుటుంబం నుంచి పోటీ చేసిన వ్యక్తి సుగవాసి బాలసుబ్రమణ్యంపై కొంత మంది ఓర్వలేని రాజకీయాలు చేయడం తగదని బలిజల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై బురద చల్లడం అందరూ గమనిస్తున్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలిజ సామాజక వర్గానికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యం ఇన్‌ఛార్జి కేటాయించడం బలిజలపై పార్టీకి ఉన్న విషయం మరోసారి రుజువు అయిందన్నారు.



## స్వచ్ఛ మండలం స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ

రామాపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం మండల అధికారి టీం స్వచ్ఛ మండలం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, తహసీల్దారు రామాంజనేయులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ స్వాతంత్ర్యంతో పాటు అభివృద్ధి స్వచ్ఛమైన దేశం కోసం ఆకాంక్షించారు. మహాత్మ గాంధీ ఆశయ సాధనలో మన వంతుగా మన ఇంటిని మన పరిసరాలు మన వీదిని మన గ్రామాన్ని, మండలాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం ప్రతిజ్ఞ చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డీ ఉషారాణి, ఆర్ఐ రవికుమార్, ఎంపీడీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రక్తహీనత భారిన పడకుండా మంచి పోషకాహారం తీసుకోవాలి

రామాపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

మహిళలు, గర్భవతులు, పిల్లలు, బాలింతలు రక్తహీనత భారిన పడకుండా మంచి పోషకాహారం తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధికారి (సీడీపీవో) పద్మావతి అన్నారు. మండలంలోని గువ్వల చెరువు సెక్టార్‌లోనే గోపగ ఉడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార ఆహారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు, బాలింతలు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛభారత్ కింద చెట్లు నాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు సెక్టార్ సూపర్‌వైజర్ హుసేనమ్మ, పద్మజారాణి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, మహిళలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవులకు అభయమిచ్చిన ముక్క రూపానంద రెడ్డి

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:

రైల్వే కోడూరు పట్టణంలో లూథరన్ చర్చి ఆవరణంలో మిషనరీ ఆస్తులపై కొంతమంది బినామీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అర్థరాత్రి సమయంలో దాడులు చేసిన విషయం విధితమే,ఈ నేపథ్యంలో నివాసాలలో ఉంటున్న వేడుక రాజరత్నం, కూని చంద్రయ్యలు విజయవాడలోని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రూపనంద రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ ఆస్తులు ఎవరిని కొనకుండా వాటిని కాపాడుతానని క్రైస్తవులకు భరోసాని ఇచ్చారు.పూర్తిస్థాఇలో రైల్వేకోడూరు పట్టణంలో అక్రమాలకు తావు లేకుండా కట్టడి చేస్తానని రూపానంద రెడ్డి హామీ ఇచ్చారు.

## ఈ నెల 21 నుంచి మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

బద్వేలుఅర్బన్ , సెప్టెంబరు 19 ప్రభాతవార్త :

ఈ నెల 21వ తేది నుంచి బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మండల స్పోర్ట్స్ కన్వీనర్ కొండయ్యలు తెలియజేశారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అండర్14 మరియు 17 బాలురు మరియు బాలికలకు ఈక్రింది క్రీడాంశాలు అయిన కబడ్డీ , ఖోఖో, వాలిబాల్, చెస్, యోగ, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ నందు పోటీలు నిర్వమించడం జరుగుతందన్నారు. కావున మండలంలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పిటీలు వారి పిల్లల వివరాలను ఆన్‌లైన్ నందు నమోదు చేసుకోవాలని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకుని పై న తెలిపిన ఆటలలో పాల్గొనాలన్నారు. ఈ కార్య క్రమంలో పీడీలు నాగేశ్వరరావు, మహబూబ్‌బాష, బాలయ్య, యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబర్ కె. చిన్న సుబ్బారావు, ఉపాధ్యాయులు నారాయణ, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 7287953961నంబరును సంప్రదించాలన్నారు.



## డిప్యూటీ సీయం ఆదేశాలలతో గ్రామసభ

రాజంపేట,సెప్టంబర్ 19, ప్రభాతవవార్త :

మూడు దశాబ్దాలుగా నష్టపరిహారానికి నోచుకోని పునరవాసులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆదేశాలతో బుధవారం కలెక్టర్ నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు ఓబులవారిపల్లి తాహశీల్దార్ తీర్ మున్నీ తన సిబ్బందితో కలసి మంగంపేట పునరవాస బాధితులకు ఆదేశాలు ఇచ్చి గ్రామ సభ ఏర్పాటు చేసింది. గత నెలలో గ్రామ సభకు వచ్చిన పవన్ కళ్యాణ్‌కు తమ గోడును వినతి పత్రం ద్వారా తెలియ జేసుకున్నారు. దీంతో డిప్యూటీ సియం స్పందించి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరికు ఆదేశాలు ఇవ్వడంతో తాహశీల్దార్ గ్రామ సభ నిర్వహించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రాబే

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

మాదిగ ఉప కులాల వారికి 25 వేల ఉద్యోగాలు గతంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చారని ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, మాదిగ సంఘాల జేఏసీ ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కడప జిల్లా అధ్యక్షులు తప్పెట శివ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కడప మహవీర్ సర్కిల్ నుంచి కడప కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలోని 59 కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలన్న లక్ష్యంతో గత 30 ఏళ్లుగా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కోర్టులో ఎన్ని అడ్డంకులు సృష్టించినా చివరికి న్యాయమే గెలిచిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారాలు ఇస్తూ ఆగస్టు 1న సుప్రీం న్యాయ దర్మాసనం తీర్పు ఇచ్చిందన్నారు. వెంటనే అమలు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు మాదిగలకు భరోసా ఇచ్చారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆగస్టు 16 హిందూపురం నుంచి ఇచ్చాపురం వరకు కృతజ్ఞత యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు, తెలుగు రాష్ట్రాల కార్యదర్శి గొడుగునూరు మునయ్య, కడప జిల్లా అధ్యక్షులు తప్పెట శివకుమార్, కొట్లూరు బాబు, కొండేపోగు భాస్కర్, గొల్లపల్లి గురువయ్య, సంజీవ్, వీరపోగు నారాయణ, దాసరిపల్లి రాములయ్య, గంగిపోగు శ్రీనివాసులు, చెంచుగాళ్ల నాగార్జున, నల్లోల ఓబులేసు పాల్గొన్నారు.



## 2వ పాన్ ఇండియా ప్రచారం-2024

కడప లీగల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

ఏపీ న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ కమలాపురం సబ్ జైలును, జమ్మలమడుగు సబ్ జైలును మరియు ప్రొద్దుటూరు సబ్ జైలును తనిఖీ చేసి 2వ పాన్ ఇండియా ప్రచారం 2024 నిర్వహించడం జరిగిందన్నారు.

## గంజాయి పట్టివేత.. నిందితుడికి రిమాండ్

చిట్వేలి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

తనకు ఉన్న గంజాయి మత్తు అలవాటుతో ఏకంగా ఓ వృద్ధుడు తన పంట పొలంలో పండించే సాహసం చేశాడు. దీంతో ఆగకుండా ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకునే స్థితికి చేరాడు. చివరికి విషయం తెలుసుకున్న పోలీసుల అరెస్టుతో కటకటాల పాలైన సంఘటన చిట్వేలి మండలంలో కలకలం రేపింద గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మరియు ఎస్డీపీఓ ఆదేశాలతో గంజాయి మొక్కల పెంపకం, నిల్వ, రవాణా గురించి తమకు అందిన ఖచ్చితమైన సమాచారంతో బుధవారం స్థానిక ఎస్సై రఘురాం, మండల డిప్యూటీ తహసీల్దార్ సుమని మరియు రెవెన్యూ పోలీసు సిబ్బందితో కలిసి వెళ్లారన్నారు. చిట్వేలి, కోడూరు రహదారి నగిరిపాడు గొల్లపల్లి గ్రామం మలుపు వద్ద తమ రాకను గమనించిన గంధం ప్రసాద్(63) తండ్రి రామయ్య అనే వ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నించగా, చాకచక్యంగా తమ సిబ్బంది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు పట్టుకున్నారన్నారు. తన దగ్గర ఉన్న సంచిలో ఉన్న గంజాయి పాటు తన పొలంలో దాచిన గంజాయి కొమ్మలను గ్రామ పంచాయతీ దారుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు. 650 గ్రాముల బరువున్న గంజాయి విలువ సుమారు 16250 ఉటుందన్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని గురువారం రిమాండ్‌కు తరలించామన్నారు. గంజాయి కొనుగోలు చేసిన యువతను రిహాబిటేషన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్ పంపడం జరిగిందని సీఐ తెలిపారు.తాత్కాలిక మత్తు కోసం విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీఐ సూచించారు.



## పరిశుభ్రతతో వ్యాధి రహిత సమాజం

చిట్వేలి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధి రహిత సమాజాన్ని రూపొందించవచ్చని చిట్వేలి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి తెలిపారు. గురువారం పాత చిట్వేలి శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణాన్ని తమ సిబ్బందితో శుభ్రం చేయించారు. వారానికి రెండు గంటల పాటు సంవత్సరానికి వంద గంటల సమయాన్ని శుభ్రతకు కేటియాస్తామని సీడీపీవో అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత దిశగా మార్పు ముందు మన నుంచే ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గొల్లపల్లె హెచ్‌డబ్ల్యూ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించి పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించి పౌష్టికాహార ప్రదర్శన పెట్టారు. పౌష్టికాహారం, పరిశుభ్రత రెండు ముఖ్యమేనని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మరియు మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మట్లిరాజుల కోట ఆక్రమణ

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం వై.కోట గ్రామంలో ఉన్న మట్లిరాజుల కాలం నడుంచి మట్టి కోటను గురువారం కొందరు భూ కబ్జాదారులు వారి కబంధ హస్తాల్లో ఆక్రమణ చేశారు. విషయం పురావాస్తుశాఖ వారికి కకూడా సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గుండాల ఈశ్వరునికి సంబంధించిన ఆలయాల భూములు, మాన్యాలు అలాగే అమ్మవారికి సంబంధించిన నాగులు భానుకు సంబంధించిన భూములు మట్లిరాజులు కాలం నుంచి పూర్తిగా పాతకోట ఆక్రమణ ఇలా రోజు రోజుకు శాఖకు సంబంధించిన ఆస్తులను కూడా ఆక్రమిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉందని పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.



## విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం

కడప క్రైం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పీఎస్ సీఐ కృష్ణారెడ్డి సూచించారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్‌స్పెక్టర్ రాజు మాట్లాడుతూ బాగా చదువుకొని సమాజానికి, దేశానికి ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మహిళా పీఎస్ సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శాంతమ్మ, నసీన్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రణాళిక బద్ధమైన చదువులతో ప్రపంచంలో అవకాశాలు

వైవీయూ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

ప్రపంచ స్థాయిలో మెరవాలంటే ప్రణాళిక బద్ధంగా చదవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. యుఎస్ఏ, కెనడా యు.కె, ఆస్ట్రేలియా దేశాలలో ఉన్నత చదువులు, ప్లేస్‌మెంట్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం గురువారం మధ్యాహ్నం వైవీయూలో సెనేట్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజం మీకోసం ఎదురు చూస్తోందని విద్యార్థి దశలో సంపూర్ణ జ్ఞానాన్ని సమపార్జించుకోవాలన్నారు. ఆంగ్లంలో సంభాషించే వారిని, చదువుతున్న కోర్సులో మార్కుల పరంగా ప్రతిభ చూపిన వారికి విదేశాల్లో విద్య ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. చికాగో ఆర్‌డిఎల్ టెక్నాలజీ సీఈవో, వ్యవస్థాపకులు కె. రామారావు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు పై చదువులకు, పీజీ విద్యార్థుల పరిశోధనలకు, ఉద్యోగ అవకాశాల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఆర్డీఎల్ టెక్నాలజీ సంస్థ ఉచితంగా సహాయపడుతుందన్నారు. విదేశాల్లో టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో సీటు పొందే విధానము, అందుకు గల అర్హతలు, పాస్‌పోర్టు పొందే విధానము గురించి అవగాహన కల్పించారు. అక్కడ కోర్సు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు పొందేలా సహకారం అందిస్తామన్నారు. ఆయా దేశాల్లో చదువుతో పాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసుకుంటు కోర్సు పూర్తి చేసుకునే అద్భుత అవకాశం ఉందన్నారు. ఆర్డీఎల్ టెక్నాలజీ సంస్థ భారతదేశ ప్రతినిధి నిరంజన్ వివిధ దేశాలలో చదువులు, ఉద్యోగ అవకాశాలపై విశ్లేషించారు. విద్యార్థుల సందేహాల నివృత్తి చేశారు. కడప యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ హితేంద్రనాథ్, యనియన్ బ్యాంకు విద్యార్థులకు అందించే ఆర్థిక చేయూత గురించి వివరించారు. ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఎల్‌వి రెడ్డి అధ్యక్షత వహించగా, సైకాలజీ సహ ఆచార్యులు డాక్టర్ వి. లాజర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీ

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త):

వాహనదారులు చట్టాలను అనుసరించి వాహనాలను నడపాలని గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా వాహనాల రద్దీ కూడా అధికమైందని, ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. రోడ్లపైన ఎక్కడ పడితే అక్కడ ట్రాఫిక్ అంతరాయానికి గురికాకుడదని అధిక వేగం అనేక ప్రమాదాలకు దారితీస్తుందని, వాహనాలు తోలేటపుడు ఏదైనా ప్రమాదాలు సంబవించినపుడు వాటిని అరికట్టేందుకు కొంత ఉపయోగపడుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికపుడు సరిచూసుకుంటూ మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయని, షాపుల యజమానుల కూడా షాపుల వద్ద రోడ్డుపై వాహనాలు నిలపకుండా సహకరించాలని వారు తెలిపారు.



## విద్యుత్తు ఛార్జిల చెల్లింపులు సులభతరం చేయండి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

గతంలో ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా విద్యుత్తు ఛార్జీల చెల్లింపులు సామాన్యులకు ఎంతో సులభతరంగా ఉండేదని వాటిని తొలగించడం ద్వారా విద్యుత్తు చెల్లింపులు ఎంతో భారంగా మారిందని ఆర్‌సీపీ సికె.దిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ ఆరోపించారు. చెల్లింపులు గతంలో మాదిరి సులభతరం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## నలుగురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుంచి 17400 నగదును స్వాధీనం చేసుకన్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో కృష్ణంపల్లె గ్రామ సమీపంలో ఉన్న పొలాల్లో జూదం ఆడుతుండగా దాడి నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో కృష్ణంపల్లె, కానగూడూరు గ్రామాలకు చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిని మైదుకూరు కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.



## మండలానికి యూరియా సరఫరా చేయండి

దువ్వూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

దువ్వూరు మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 15వేల ఎకరాల్లో వరి సాగును రైతులు సాగు చేశారు. ప్రస్తుతం వరి నాట్లు పూర్తి అయినందున రెండవ దఫా రసాయనిక ఎరువులు వినియోగించుకునేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ప్రస్తుతం దువ్వూరు మార్కెట్‌లో కానగూడూరు, చింతకుంట ఎరువుల దుకాణాలలో యూరియా కొరత స్పష్టంగా కనబడుతుంది. వ్యవసాయ శాఖ రైతు సేవా కేంద్రాలకు సరఫరా చేస్తామని చెప్పారే కానీ ఇంతవరకు యూరియా సరఫరా కాలేదు. గతంలో అంతంతమాత్రమే సరఫరా చేశారు. ఎరువుల దుకాణాల సంస్థలు ఇతర కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే యూరియా ఇస్తామని లేకపోతే ఇవ్వమని కరాఖండిగా చెబుతున్నారు. కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇస్తామని చెప్పడంతో రైతులకు యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన వరి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మండలానికి యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయన్నే మా నాయకుడు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా దాసరిపల్లి జయచంద్రారెడ్డే మా నాయకుడని తంబళ్లపల్లె టీడీపీ నాయకులు ముక్తకంఠంతో మద్దతు తెలిపారు. గురువారం జయచంద్రారెడ్డి ఇన్‌ఛార్జిగా నియామకంతో క్రాస్‌రోడ్డులో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్, జయచంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, తులసీధర్ నాయుడు, బేరి శ్రీనివాసులు, కృష్ణమూర్తి నాయుడు, సోమశేఖర్, బీఎంఆర్, పురుషోత్తం, సామిరెడ్డి, నరసింహులు, శంకర్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ధనశేఖర్, ఎర్రసానిపల్లి సుధాకర్, రామచంద్ర, నాగేంద్ర నాయుడు, సాంబశివారెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, ల్యాబ్ రమణ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ ప్రభుత్వంలో అవినీతకి చోటు ఉండదు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వం హయాంలో వైవీయూలో ఇష్టానుసారంగా జరిగిన అక్రమ నియామకాలపై సీఐడీ విచారణ జరపాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాటల్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనుకూలమైన వారికి వీసీ రిజిస్ట్రర్లుగా నియమించుకొని అవినీతి, అక్రమాలకు ప్పాడి యూనివర్శిటీని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. సీఐడీ విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్‌సింహ, అమృత్, అక్షయ్‌కుమార్‌రెడ్డి, ఫరీద్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, రూ.3వేలు జరిమానా

కడప క్రైం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:

మద్యం సేవించి మోటారు సైకిల్ నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తికి 7 రోజులు జైలు శిక్ష, రూ.3వేలు జరిమానా విధిస్తూ కడప ఫస్ట్ స్పెషల్ జేఎస్‌సీఎం కోర్టు తీర్పు ఇచ్చింది. అల్ల రమేష్‌రెడ్డి ఈనెల 18న మద్యం సేవించి మోటారు బైకు నడుపుతూ ట్రాఫిక్ పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసిన ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీమతి మంగళగౌరి 7 రోజులు జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధించినట్లు కడప ట్రాఫిక్ సీఐ జావీద్ తెలిపారు.


**పాస్‌పోర్టు పోయినది**

మల్లెల వెంకటేశ్వర తండ్రి మల్లెల వెంకటేష్, డోర్ నెం. 1-37-బి. పందిళ్లపల్లి కస్బా, గ్రామం, లక్కిరెడ్డిపల్లె మండలం. అన్నమయ్య జిల్లా. 516257, ఏపి. నా పోస్‌పోర్టు నెం. P9713158, పోయినది. దొరికినచో ఈ అడ్రస్‌కుగాని, ఫోన్ నెం. 6301765160కు తెలపగలరు.

## గిరిజన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలి

పీలేరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు ఒడిత్యా శంకర నాయక్ తెలిపారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గురువారం పీలేరులో పర్యటించారు. ఈ సందర్భంగా కోటపల్లెలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను స్థానిక మదనపల్లె రోడ్డులోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం మదనపల్లె రోడ్డులోని బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు లేని విషయాన్ని గుర్తించి తెలుగు ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులకు చదువు ఎలా వస్తుందని ప్రశ్నించారు. గిరిజన విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలకు కడుపులు నింపుకోవడం కోసం రాలేదని, మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఆశయంతో ఇక్కడ చేరారని అందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ పిల్లల అభివద్ది, వికాసానికి తోడ్పాటు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యాసంస్థల రికార్డులను పరిసరాలను తరగతి గదులు, వంట గదులు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి తేజస్విని, టీడీఓ సూపరింటెండెంట్ సురేష్, తహశీల్దారు భీమేశ్వరరావు, డి.టి. సుబ్రమణ్యం, ఆర్ఐ చాణిక్య, గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఒడిత్యా శంకరనాయక్ ను కలిసిన మద్దిరాళ్ల మల్లికార్జున

పీలేరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



గత వైఎస్సార్ ప్రభుత్వంలో రాష్ట్ర పరిధిలో నియమించిన కమిటీలో ఎస్టీ కమిషన్ లో భాగంగా కమిటీ మెంబరుగా ప్రభుత్వం నియమించిన శంకర నాయక్ తమ విధి నిర్వహణలో భాగంగా పీలేరులో పలు ప్రభుత్వ పాఠశాలలు ఆకస్మికంగా తనిఖీచేసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర జంగం సేవాసంఘం అధ్యక్షులు మద్దిరాళ్ల మల్లికార్జున కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

## గిరిజనుల సంక్షేమ అభివద్దికి ప్రాధాన్యత ఇవ్వాలి

పీలేరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:



క్షేత్రస్థాయిలో గిరిజనుల సంక్షేమ అభివద్దికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఒడిత్యా శంకరనాయక్ తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పీలేరు మండలంలో పర్యటిస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశమైయ్యారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివద్ది పథకాల్లో దామాషా ప్రకారం అర్హులైన గిరిజనులందరూ లబ్ది పొందేలా చూడాలన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి పథకంలోను గిరిజనులకు ఆరు శాతం లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని స్మశాన వాటికలకు స్థలం కేటాయింపు జరగాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో గిరిజనులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కషిచేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో గిరిజనులందరూ ప్రభుత్వ గహాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖ అధికారులు ప్రయత్నం చేయాలని సూచించారు. ఈకార్యక్రంలో గిరిజన సంక్షేమ అధికారిణి తేజస్విని, డీటీఓ సురేష్, తహశీల్దారు భీమేశ్వరరావు, డీటి సుబ్రమణ్యం, ఆర్ఐ చాణిక్య, గురుకుల విద్యాసంస్థ ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు, ఎస్సై బాలకష్ణ, ఎంఈఓ పద్మావతి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సతీష్ ఐసీడీఎస్ సీడీపీఓ రాజమ్మ, తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్‌నాయక్, ఏఓ రమాదేవి, ఏపీఓ మహేష్, ఏపీఎం లక్ష్మన్‌రెడ్డి, ఆర్టీసీ సీఐ సుబ్బమ్మ, ఏడీసీ నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఏఈ యతిరాజులు, ఏఈ నాగరాజు నాయక్, పలు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛతహి సేవ లో మానవహారాలు ర్యాలీలు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులపాటు నిర్వహించే స్వచ్ఛతహి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని తాసిల్దార్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోజుల వరకు ర్యాలీ మాయవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజి కలలు గన్న స్వచ్ఛమైన భారతదేశం సాధించాలంటే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటుచేసే లక్ష్యం దిశగా కృషి చేస్తానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరామిరెడ్డి,డిటి రాఘవేంద్ర రావు,ఈవోపీఆర్డి పట్నాయక్, పంచాయతీ సెక్రటరీ ఎం సుదర్శన్ రెడ్డి,మరియు వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ వెంకటకృష్ణారెడ్డి మరియు కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

వేంపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ః




నవభారత్ ఫర్టిలైజర్స్ రైతులకు అందించే సేంద్రీయ ఎరువులతో అధికపూత, దిగుబడులు అందిస్తాయని కంపెనీ ప్రతినిధులు కె.సుదర్శనాచారి, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని నందిపల్లెలో గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నవభారత్ ఫర్టిలైజర్స్ జీవన ఎరువులు పంటకు భూమిలోని మిత్ర పురుగులైన సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధకశక్తిని పెంచుతాయని తెలిపారు. పలు గ్రామాల్లో సేంద్రీయ, జీవన ఎరువులుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషిచేయాలి

వేంపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ః




వాతావరణ కాలుష్యాన్ని పెంచే ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలని వేంపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు అన్నారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లె పట్టణంలోని వివిధ ప్రాంతాల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులు తొలగించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి మాట్లాడుతూ చైనా దేశంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువైనప్పటికీ రీసైక్లింగ్ ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నోడల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లుగా నడచుకోవాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ః

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్లుగా నడుచుకోవాలని పులివెందుల జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరుణకాంతి అన్నారు. గురువారం పులివెందులలోని జేఎన్‌టీయూ కళాశాలలో ఫ్రెషర్స్‌కు స్వాగత సభ, కళాశాల నియమ, నిబంధనలు, వసతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మీపై నమ్మకంతో తల్లిదండ్రులు చదువుకునేందుకు పంపుతున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రవర్తించాలన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇక్కడ హాస్టల్‌ను విద్యార్థులే నిర్వహించడం వల్ల నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, ఆయా శాఖల విభాగాధిపతులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సెక్షన్ డిప్యూటి కంట్రోలర్లు హుసేన్‌వలి, సాంబయ్య, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.




## ఆదిత్య కళాశాలలో హ్యాకెథాన్ ఇంటర్నల్ ప్రోగ్రాం

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం హ్యాకెథాన్ ఇంటర్నల్ 2024 ప్రోగ్రాంను నిర్వహించారు. ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ సహకారంతో విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్య, వ్యవసాయం, ఇంధనం, రవాణా గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించడం వలన సమాజంలో గుర్తించిబడి భవిష్యత్తులో మరింత ముందుకు వెలుతారన్నారు. మనదేశంలో ముఖ్యవృత్తి వ్యవసాయం అని ఇంధనం గురించి స్మార్ట్ ఇండియన్ హ్యాకెథాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి డాక్టర్ అర్‌అండ్‌బి షఫి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు నోట్‌క్యామ్ యాప్‌లు రద్దు చేయాలి

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలకు జిల్లాలో నోట్‌క్యామ్ యాప్‌లను రద్దు చేయాలని, సమ్మెకాలపు హామీలు అమలు చేయాలని వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కోకన్వీనర్ సరోజమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయడం లేదని, సొంత సెల్‌ఫోన్లలోనే పోషన్ ట్రాకర్ యాప్, బాలసంజీవని యాప్, ఎఫ్ఆర్ఎస్ యాప్, మిల్క్‌యాప్‌లను సొంత సెల్‌ఫోన్‌లతోనే చేస్తున్నామన్నారు. వీటితో పాటు 14 రకాల రికార్డులు రాస్తున్నామన్నారు. అంగన్‌వాడీలకు 5జి సిమ్‌తో నూతన మెబైల్స్ ఇవ్వాలని కోరారు. టిఎ. డిఏలు 2017నుంచి పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చెల్లించాలన్నారు. సమ్మెకాలపు హామీలను నెరవేర్చాలన్నారు. విధుల్లో చనిపోయిన వారికి పరిహారం చెల్లించి కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, జయలక్ష్మి పాల్గొన్నారు.

## వాటర్‌సప్లై కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



ఝురికోణ ప్రాజెక్టు వాటర్‌సప్లై కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 11నెలల వేతనాలను చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలన్నారు. కరోనా సమయంలో కూడా కార్మికులు ప్రజలకు నీటిసరఫరా చేయడంలో ఎంతో కృషి చేశారన్నారు. 40మంది కార్మికులకు జీతాలు, ఉద్యోగ భద్రత కల్పించకపోవడం పట్ల ఆందోళన చెందుతున్నారన్నారు. పెండింగ్‌లోని వేతనాలు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్మికులకు గుర్తింపుకార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు నెలనెలా బ్యాంకు ఖాతాలో జమ చేయాలన్నారు.

## వాల్మీకి మహార్షి జయంతిని రామునిగుడిలో నిర్వహించండి

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



వాల్మీకి మహార్షి జయంతిని ప్రతి రామాలయంలో నిర్వహించాలని వాల్మీకిసంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని వాల్మీకి సంఘం కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అక్టోబర్ 17న వాల్మీకి మహార్షి జయంతిని వాడవాడలా నిర్వహించాలన్నారు. సంపూర్ణ రామాయనాన్ని లిఖించి శ్రీరాముని గొప్పతనాన్ని తెలియజేసిన వాల్మీకి మహార్షి జయంతి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. వాల్మీకి మహార్షి సూచించిన అడుగుజాడాల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహ, మదనపల్లె అధ్యక్షులు వలసల మంజునాథ్, నాయకులు రామక్రిష్ణ, నరసింహులు, క్రిష్ణమూర్తి, గౌరవ్మ, నిర్మలమ్మ, శ్యామలమ్మ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన దిగుబడి - పెరిగిన ధరలు

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



టమోటాకు ఉన్నఫలంగా ధరలు గణనీయంగా పెరిగాయి. గురువారం మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ.52లు అత్యధికంగా ధర పలికింది. ఒక్కసారిగా ధరలు పెరగడంతో టమోటా రైతులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు. గతవారం రోజులుగా ధరలు మోస్తారుగా పెరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఒక్కసారిగా ధరలు పెరగడం వల్ల టమోటా రైతుల్లో ఎనలేని ఆనందం కలుగుతోంది. దిగుబడి తగ్గడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇన్నాళ్ళు 300నుంచి 400మెట్రిక్ టన్నుల వరకు మార్కెట్‌కు టమోటాలు వచ్చాయి. గురువారం 105మెట్రిక్ టన్నులు మాత్రం టమోటాలు రావడం జరిగింది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ పెరగడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోటా ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.

## పాముకాటుకు మహిళ మృతి

మదనపల్లె, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



పాముకాటుకు మహిళ రైతు మృతి చెందిన విషాదకర సంఘటన మదనపల్లెలో గురువారం జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని దుబ్బిగానిపల్లె పంచాయితీ గొల్లపల్లెకు చెందిన శ్రీనివాసులు భార్య రమాదేవి(40) వ్యవసాయ బోరువద్ద పొలం పనులు చేస్తుండగా కాలిపై పాము కాటేసింది. దీంతో ఆమె అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో ఆమె మృతి చెందింది. దీంతో రమాదేవి మృతితో కన్నీమున్నీరుగా కుటుంబసభ్యులు విలపించారు. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రామసముద్రం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని చొక్కాండ్లపల్లె పంచాయితీలో గురువారం ఎంపిడిఓ రమణ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రెడ్డిశేఖర్, గోవర్ధన్ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మందుల షాపులు తనిఖీ

రామసముద్రం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని రామసముద్రంలోని మందులషాపులను గురువారం డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల కొనుగోళ్ళు, అమ్మకాలు సంబంధించి రికార్డులు పరిశీలించారు. మందుల తయారీ కాల వ్యవధిని పరిశీలించారు. చిన్నపిల్లలకు మందులను ఇవ్వరాదని తెలిపారు. నకిలీ మందులు, కాలం తీరిన మందులను అమ్మితే లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ల సలహాలు సూచనల మేరకు రశీదు ఇచ్చిన వారికే మందులను అమ్మాలని సూచించారు.

## స్టూడెంట్స్ మిత్ర యాప్ ఆవిష్కరణ

కురబలకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్టూడెంట్ మిత్ర యాప్‌ను ఆవిష్కరించారు. బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్న రోహిత్‌రెడ్డి దేశాయ్ మిట్స్ స్టారప్ సెల్ కింద గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేటు కంపెనీ సహకారంతో యాప్‌ను ఆవిష్కరించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ కంపెనీ ద్వారా వ్యాపారం నిర్వహించడంతో పాటు అప్లికేషన్‌లు అభివృద్ధి, వెబ్‌సైట్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు, అధ్యాపకులు ప్రయోజనాల నిమిత్తం స్టూడెంట్స్‌యాప్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి లోహిత్‌రెడ్డిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయబాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

## నేడే డయల్ యువర్ డీఎం

పీలేరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

డిపో సమస్యల పరిష్కారం కోసం స్థానిక డిపో పరిధిలో డీఎం బండ్లకుమార్ ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం శుక్రవారం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడునని డీఎం తెలిపారు. కావున ప్రజలు 9959225679కు సంప్రదించాలన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె దగ్ధం

మైదుకూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



మైదుకూరు మండలం ఆదిరెడ్డి పల్లి పంచాయతీలోని ముదిరెడ్డిపల్లె తాండలో గురువారం మూడే సుబ్బమ్మకు చెందిన పూరి గుడిసె అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. పూరి గుడిసెలో అగ్ని ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కుటుంబంలో అందరూ పనుల కోసం బయటికి వెళ్లడంతో పూరి గుడిసెలో ఉన్న సామాన్లు, కొంతమేర డబ్బులు, కాలిపోవడంతో కుటుంబ సభ్యులు ఎవరైనా ఆదుకోవాలని వేడుకొన్నారు. అంతేకాకుండా ఆర్ధికంగా ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## త్రాగునీరు పైపులైను పరిష్కరించడంలో నిర్లక్ష్యం

మైదుకూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



మైదుకూరు మండలంలోని విశ్వనాథపురం నుండి హరిజనవాడకు వెళ్ళే రహదారిలో ఉండే వాటర్ పైపు లీకేజ్ కావడం వల్ల రహదారి అంతా బురదమయం కావడం దారిలో వాహనాలు పనుల నిమిత్తం ప్రజలు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని హరిజనవాడ ప్రజలు తెలియజేశారు. హరిజనవాడ ప్రజలు సచివాలయ సెక్రెటరీ ఈ విషయాన్ని తెలియజేయగా నిర్లక్ష్యంగా సమాధానం తెలిపారని అంతేకాకుండా ప్రజలకు కుళాయిలు బిగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ సమస్యను జిల్లా అధికారులు, మండల అధికారులు స్పందించి గ్రామంలో పైపులైన్ సమస్యను వాటర్ సమస్యను తీర్చాలని రహదారిలో అడ్డుగా ఉన్న పైపులైన్ గుంతను సాధ్యమైన తొందరలో పూడ్చాలని లేనిపక్షంలో రాత్రిపూట గ్రామంలోకి వెళ్లలంటే చాలా ఇబ్బంది పడుతున్నామని కోరుతున్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై కేసు నమోదు

గాలివీడు, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):



అక్రమంగ ఆఇసుక తరలింపు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గాలివీడు ఎస్ఐ పి.రామకృష్ణ తెలిపారు. గురువారం గుట్టుచప్పుడు కాకుండా కొందరు అక్రమార్కులు అనుమతులు లేకుండా తలముడిపి గ్రామం పాపాగ్ని నది నుండి గాలివీడుకు ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా పసలవాండ్లపల్లె వద్ద పట్టుకుని రవీంద్రపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేగాక కోడిపందేలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంచామని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కటకటాల పాలవుతారని హెచ్చరించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

పీలేరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:

పట్టణంలోని బండ్లవంకకు చెందిన కష్ణానాయక్ భార్య మూడే నీలావతమ్మ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలకష్ణ తెలిపారు. వివరాలు ఈనెల 18న నీలావతమ్మ సొంత స్థలం ఇంటి నిర్మాణం చేపట్టడానికి కె.రవి, కె.నాగరత్నమ్మ, వారి కుమార్తె కవిత కలిసి వారికి దారి కావాలని గొడవకు దిగి కులం పేరుతో దూషించారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

## విశ్వంలో ప్రాంగణ ఎంపికలు

కురబలకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



అంగళ్ళు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ఇంటర్నల్‌అజ్ లర్న్ కంపెనీ ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి తెలిపారు. ఈ ఎంపికల్లో 42మంది విద్యార్థులు పాల్గొనగా 13మంది విద్యార్థులు ప్రతిభ కనపరచడంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేధార్‌గౌరవ్ తెలిపారు. ఏడాదికి గరిష్టంగా రూ.5లక్షల వరకు వేతనం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్లేస్‌మెంటు ఆఫీసర్, అధ్యాపకులు అభినందించారు.

## స్వచ్ఛాభారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కురబలకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిపిఓ ధనలక్ష్మి అన్నారు. గురువారం కురబలకోట మండలం అంగళ్ళులోని స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను గ్రామ పంచాయితీ మండల అధికారులు విద్యార్థులతో అంగళ్ళు హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొనదట స్వచ్ఛ అంగళ్ళు సాధించి అనంతరం స్వచ్ఛాభారత్ లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు, గ్రామ పంచాయితీ సిబ్బంది మండల అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్యకార్మికులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యే పథకాల గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి డిప్యూటి సిఈఓ రమణారెడ్డి, డివిజనల్ అధికారి నాగరాజు, ఎంపిడిఓ హరినారాయణ, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్, ఎంఈఓ ద్వారకనాథ్, విద్యార్థులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విదేశీవిద్యపై అవగాహన పెంచుకోవాలి

కురబలకోట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :




అంగళ్లుకు సమీపంలోని గోల్డన్‌వ్యాలీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విదేశీ విద్యపై ఐవివై ఓవర్‌సీస్ అధినేత నానాజి హరీష్, మురళీలు అతిధి ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా విదేశాల్లో విద్యను అభ్యసించే మార్గాలను సదుపాయాలను గురించి వివరించారు. విదేశాల్లోనే ఎంఐటి, స్టాండ్‌పోర్టు, ఆక్స్‌పర్డ్ విశ్వవిద్యాలయాలు వంటి గ్రాడ్యుయేషన్ పొందిన తరువాత విద్యార్థులు కేరియర్‌ను నిర్ణయించుకోవాలన్నారు. ఐఈఎల్ఎస్, జిఆర్ఈ, జీ మ్యాట్ కోసం ఎలా సంసిద్ధులు కావాలన్న అన్నదానిపై వివరించారు. విదేశీవిద్యను అభ్యసించడానికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్, బిడిఎస్ మోడల్‌స్కూల్ డైరెక్టర్ ఎంపిరావు, క్యాంపస్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసైన్డ్ మెంట్ కమిటీ నిర్వహించి పేదలకు భూములు పంచాలి

అట్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

భూ కబ్జా దారుల చేతుల్లోని భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అసైన్డ్‌మెంట్ కమిటీ ద్వారా భూములను పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం మండలం నలింగాయ పల్లె రెవెన్యూ పొలం సర్వే నంబరు 40 నందు భూ పోరాటం నిర్వహిస్తూ పేదలను కలిశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రతిసారీ పేదలకు దక్కాల్సిన భూములు బడా నాయకుడు అనుభవిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని నిర్వాసితులకు న్యాయం చేయలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఇ.రమణయ్య, దుర్గమ్మ, నాయకులు చంద్ర, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి క్రీడా ఎంపికలు

**ముద్దనూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 21, 23వ తేదీలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విధ్యార్థిని, విధ్యార్థులకు అండర్-14, అండర్-17 విభాగాలలో ముద్దనూరు మండల స్థాయిలో క్రీడా ఎంపికలు ముద్దనూరు మండల కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతాయని పాఠశాల హెచ్ఎం రాజబాబు గురువారం నాడు విలేకరులతో తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు సుబ్బారావు మరియు నాగేశ్వర నాయక్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని ఈ అవకాశాన్ని మండల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం తెలిపారు. మండల వ్యాయామ ఉపాధ్యాయ కో-ఆర్డినేటర్ మాధవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదిన కబాడి, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగ, చెస్, 23వ తేదిన అథ్లెటిక్స్ జరుగుతాయని తెలిపారు. అండర్-14లో పాల్గొనే క్రీడాకారులు 01-0162011 తర్వాత జన్మించి ఉండాలని, అండర్-17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2008 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. మండల స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్ తీసుకురావలని, ఎంపికైన క్రీడాకారులు జమ్మలమడుగు నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల ఫిజికల్ డైరెక్టర్ మాధవరెడ్డి తెలిపారు. ఇతర వివరాలకు 99855 33009 నంబరుకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఎస్ఆర్ఐటి విధ్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



జేఎన్టీయూఏ అనంతపురం జూలై 2024లో బిటెక్ థర్డ్ ఇయర్ సెకండ్ సెమిష్టర్‌కు నిర్వహించిన పరీక్ష ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగానికి చెందిన ఎన్.పవన్‌కుమార్ రెడ్డి 87.22, బి.వసంత 85.22, టీ.చంద్రిక 82.20, ఈఈఈ నందు ఎం.గురుసుప్రియ 89.55, ఏ.నిఖిత 89.44, కే.సుమంత్ 89.22, ఈసీఈలో సీ.సునీత 87.00, కె.ప్రణీత 86.67, సీ.గాయత్రీ దేవి 87.11, సీఎస్ఈలో ఎస్.మహేశ్వరి 84.78, ఆర్.షేక్ మహమ్మద్ సాహిల్ 84.00, ఎస్.సాయి శైలజ 83.67శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారని ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు.

# పోషణ మాసోత్సవాల అవగాహన సమావేశం

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



యర్రగుంట్ల మండలంలోని చిలమకూరు పెనికలపాడు రోడ్ అంగన్వాడి కేంద్రం నందు గర్భవతులకు, బాలింతలకు సమతుల్య పోషకాహారం గురించి హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి అవగాహన సమావేశం నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని, ప్రోటీన్స్, కార్బొహైడ్రేట్స్, విటమిన్స్ ఉన్న కూరగాయలు, సీ విటమిన్ ఉన్న పండ్లు, సెనగ పప్పులు, పాలు, గుడ్డు, అయోడిన్ ఉప్పు వాడాలని, పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి న్యూట్రిషన్ రెహబిలిటేషన్‌కు రెఫర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశానికి అంగన్వాడి సూపర్‌వైజర్ ప్రవీణ మరియు అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం పుల్లమ్మ, మహిళా పోలీసులు బిందు, లలిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ లెవెల్ జంప్ రోప్‌కు ఎన్నికైన ఇస్లామిక్ స్కూల్ విధ్యార్థులు

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



ఇస్లామిక్ స్కూల్ విధ్యార్థులు ఇంటర్నేషనల్ లెవెల్ జంప్ రోప్‌కు ఎన్నికైనట్లు ఇస్లామిక్ స్కూల్ కరస్పాండెంట్ ఉమర్ బాష తెలిపారు. మహారాష్ట్ర నాందేడ్‌లో జరిగిన నేషనల్ లెవెల్ జంప్ రోప్‌లో పాల్గొన్న తమ పాఠశాల విధ్యార్థులు పి.ఆసియా(6వ తరగతి), డి.సల్మా(7వ తరగతి) చక్కని ప్రతిభ కనబరిచి ఇంటర్నేషనల్ లెవెల్ జంప్ రోప్‌కు సెలెక్ట్ అయ్యారని వివరించారు. విధ్యార్థులు ఈ విధంగా ప్రతిభ కనబరిచేందుకు సహకరించిన విధ్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ బొంగు శ్రీనివాసులుకు నివాళి

**ఖాజీపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



ఖాజీపేల మండలం అగ్రహారంకు చెందిన తేదేపా సీనియర్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ బొంగు శ్రీనివాసులు అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఖాజీపేట తేదేపా మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డితో పాటు తేదేపా నాయకులు, ఐ టి డిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, భూమయ్యపల్లె సర్పంచ్ కొంగని వెంకటసుబ్బయ్య, తేదేపా సీనియర్ నాయకులు నిగినేని పుల్లయ్యనాయుడు, మామిళ్ల కృష్ణారెడ్డి, నంద్యాల సుబ్బయ్య యాదవ్, వీరయ్య, సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ రెడ్యం వెంకట్రామిరెడ్డి, భూమాయపల్లె నాగేష్, ముల్లపాకు సుబ్బరాయుడు, అగ్రహారం రమణయ్య, భూమాయపల్లె చంద్రమోహన్, బాబు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్, సీనియర్ తేదేపా నాయకులు బొంగు శ్రీనివాసులు మృతికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఆయన స్వగ్రామం అగ్రహారంలో వారి స్వగృహంలో శీనువాసులు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

# స్వచ్ఛతా హీ భారత్ పై అవగాహన కార్యక్రమం

**నందలూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



నందలూరు మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల తాశీల్దార్ అమర్నాథ్, ఎంపిడిఓ సౌభాగ్యం ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థుల, ఉపాధ్యాయుల చేత స్వచ్చతా హీభారత్ కార్యక్రమం పై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థి దశ నుండి పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలి తాశీల్దార్ అమర్నాథ్ అన్నారు. ఎంపిడిఓ సౌభాగ్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరి తమ శరీరం పై ఎలా శ్రద్ధ ఉంటుందో అలాగే తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని,క్రమ శిక్షణలో భాగంగా అలవర్చుకోవాలి అని, ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు పరిశుభ్రత పై అవగాహన నిర్వహించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి ఆర్ డి సతీస్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత శుభ్రతా కార్యక్రమం

**చిన్నమండెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం ప్లాస్టిక్ రహిత - శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా భూమి సహజంగా వేడెక్కి అధిక స్థాయిలో కాలుష్య కారకంగా తయారవుతుందని అన్నారు. దీనిని ఏకైక మార్గం పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా ఉంచాలని విద్యార్థులకు సూచించారు. తమ పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి వాటిని విడివిడిగా డంప్‌యార్డుకు చేరవేశారు. కొన్ని ప్లాస్టిక్ బాటిళ్లను రీసైక్లిన్ కొరకు వినియోగిస్తామని ఎన్ఎస్ఎస్ పిఓలు నాగనవీన్, సుబ్బరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛబారత్‌పై అవగాహన ర్యాలీ

**బద్వేలు, సెప్టెంబర్ 19 ( ప్రభాతవార్త):**




కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై ఎస్‌బీవీఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయా కాలాలలో వచ్చే ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛభారత్‌పై శ్రద్ధచూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ 3వ యూనిట్ సమన్వయకర్తలు, దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ అధికారులు రవీంద్రారెడ్డి, ప్రేమ్‌కుమార్, బాలయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏ రాష్ట్ర కార్యదర్శిగా హరిక్రిష్ణ రాయల్

**బద్వేలు, సెప్టెంబర్ 19 ( ప్రభాతవార్త):**



ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా గుర్రాల హరిక్రిష్ణ రాయల్ ఎన్నికయ్యారు. ఈ నెల 17వ తేదిన అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు నాగేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడూత హరిక్రష్ణ రాయల్ గతంలో కడప జిల్లా బద్వేలు రెవెన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఉందని రాష్ట్రస్థాయిలో మరిన్ని సేవలు అందిస్తారనే ఉద్దేశ్యంతో ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీఆర్ఏలు ఒకవైపు ప్రభుత్వ విదులు నిర్వహిస్తూనే మరోవైపు పేదలకు నిరాశ్రయులకు సేవలందించడం గొప్ప విషయమని కొనియాడారు.వరద బాధితులకు అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం వీధివిధి తిరిగి బాధితులను గుర్తించి సహాయం అందించింది. భవిష్యత్తులో వీఆర్ఏల హక్కుల కొరకు అభివృద్ధి, సంక్షేమం కొరకు పోరాడుతూనే మరోవైపు ప్రజా సేవకు పునరంకితమై మరోవైపు ప్రజలకు మరిన్ని సేవలందించడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు నాపై పెట్టిన బాద్యతలు తూచ తప్పక పాటిస్తానని తెలిపారు.

# ఆక్రమిత భూములు స్వాదీనం చేసుకోండి

**బద్వేలు, సెప్టెంబర్ 19 ( ప్రభాతవార్త):**



మున్సిపాలిటీలోని చెన్నంపల్లె, సీ.కొత్తపల్లె భూములలో సర్వేనెంబర్ల ప్రకారం విచారణ చేపట్టి ఆక్రమిత భూములను స్వాదీనం చేసుకుని అర్హులైన పేదలకు ఇవ్వాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. గురువారం బద్వేలు తహశీల్దారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటైన తర్వాత స్థలాల విలువ పెరగడంతో చెన్నంపల్లె, గుంతపల్లెసి.కొత్తపల్లె భూములలో రాజకీయ పలుకుబడి కలిగిన పలువురు ఆక్రమించుకుని అడ్డగోలుగా అన్‌లైన్ చేయించుకుని కంచె నిర్మించి వెంచర్లు వేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని అన్నారు. సర్వే నెంబర్లవారీగా సమగ్ర విచారణ చేపట్టి మోసపోయిన బాదితులకు న్యాయం చేసి ఆక్రమణకు గురైన విలువైన భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆక్రమిత భూములు చుట్టూ వేసిన కంచెలను తొలగించి భూములలో హెచ్చరిక బోర్డులు వేయాలని కోరారు. వీరిలో జీఆర్‌డీఎఫ్ నాయకులు నియోజకవర్గ కార్యదర్శి జకరయ్య, చంద్రమోహన్‌రాజు, రామరాజు, బాబు, నారాయణ, చెన్నయ్య , చంద్రపాల్, జయపాల్, పాండు , ఈశ్వరయ్య, లూకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే నల్ల కార్బన్ పౌడర్ డంప్‌ను తొలగించాలి : డీవైఎఫ్ఐ

**జమ్మలమడుగు, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



స్థానిక ముద్దనూరు రోడ్డు నందు మూతబడిన బ్రహ్మణి స్టీల్ ఫ్యాక్టరీ వెనక భాగంలో కొండలలో ముద్దనూరులో జగనన్న కాలనీ వెనక భాగాన, ఎర్రగుంట్ల మండలం కదిరేపల్లిలో భారీ స్థాయిలో ప్రజలకు పర్యావరణానికి హానికరమైన నల్ల కార్బన్ పౌడర్‌ను డంప్ చేయడం జరుగుతోందని అటవీశాఖ, రెవెన్యూ శాఖాధికారులు ఇటువంటి హానికరమైన డంప్‌లను తొలగించి ప్రజలు, పర్యావరణానికి మేలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) యువజన సంఘం డిమాండ్ చేస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాళ శివకుమార్ తెలిపారు. జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి అంటుంటే ఇక్కడ మాత్రం కొంత మంది పర్యావరణానికి హాని కలిగించే పనులు జరుగుతున్నాయన్నారు. నల్ల కార్బన్ పౌడర్ ఎక్కడి నుంచో ఇక్కడికి తెచ్చి భారీ స్థాయిలో డంప్ నిర్వహించడం దారుణమన్నారు. అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు భారీ స్థాయిలో నల్ల కార్బన్ పౌడర్ డంప్ చేస్తుంటే అధికారులు ఏమి చేస్తున్నారని పర్యావరణాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, మధు పాల్గొన్నారు.

# నేడు చిన్నమండెంలో ప్రజాదర్బార్

**చిన్నమండెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**

ప్రజాదర్బార్ కార్యక్రమం నేడు 20వ తేదీ ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు చిన్నమండెం -2 సచివాలయం దగ్గర మంత్రి అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని మంత్రి నిర్వాహకులు తెలిపారు. నేడు చిన్నమండెం, 21వ తేదీ సంబేపల్లె, 22వ తేదీ రాయచోటి రూరల్ శిబ్యాల, 23వ తేదీ రామాపురం, గువ్వలచెరువు, 24వ తేదీ గాలివీడు, గోపగుడిపల్లె, 25వ తేదీ రాయచోటి మున్సిపాలిటి, కొత్తపల్లె, 26వ తేదీ లక్కిరెడ్డిపల్లె, అనంతపురం, ఈడిగపల్లెలల వారీగా ప్రజాదర్బార్ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో కేటాయించిన మండలాల ప్రజలు ప్రజదర్బార్‌కు హాజరై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అర్జీలు ఇవ్వవచ్చునని తెలిపారు.

# స్వచ్ఛత హి సేవపై ప్రతిజ్ఞ

**చిన్నమండెం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



చిన్నమండెం మండలంలో ఎంపిడిఓ దివ్య ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవపై ఎస్‌హెచ్‌జి సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కన్నారన్నారు. పరిశుభ్రత ద్వారా భారతమాతకు సేవ చేయడం మన కర్తవ్యమని వివరించారు. మన కుటుంబంతో పాటు నా ప్రాంతం, నా గ్రామం, నా మన ప్రదేశంతో పరిశుభ్రత కోసం అన్వేషణను ప్రారంభించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఒ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఓ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కర్తవ్యం... ఆ సీఐ సొంతం

**కలికిరి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:**



పోలీస్.. ఈ పేరు గత పాలనలో అధికార పార్టీకి కొమ్ము కాస్తారనే విమర్శలు ఎక్కువగా వినిపించాయి. కూటమి అధికారంలోకి రావడంతో పోలీస్.. ఇటు ఫ్రెండ్లీ, అటు అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపే విధంగా నిలుస్తోంది. ఇందుకు నిదర్శనం కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి. కలికిరి సీఐగా గత నెల క్రితం బాధ్యతలు చేపట్టిన వారంలో మండలంపై శాంతిభద్రతలు పరిరక్షణ కోసం పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకున్నారు. మండలంలో జూదం, నాటు సారా విక్రయాలు, అక్రమ ఇసుక రవాణా, తదితర వాటిపై దృష్టి సారించారు. ప్రతి రోజు ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజలు ఎలా కలిసి మెలసి ఉండాలి, అల్లర్లకు, రాజకీయ వైషమ్యాలకు తలదూరిస్తే ఏం జరుగుతుంది తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఇటీవల జరిగిన వినాయక చవితి పండగను, కొటాలలో బుధవారం రాత్రి జరిగిన జాతరను ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయడంతో అందరి మన్ననలు పొందారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తతీసుకుంటున్నారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయడంతో మండలంలోని ప్రజలతో పాటు పీలేరు ప్రజలు కూడా శభాష్ సీఐ అని అభినందిస్తున్నారు. కలికిరి మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వాహనదారులపై దృష్టి పెట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# వరద బాధితులకు రూ.10లక్షలు చెక్కును అందజేసిన యువనేత

**బద్వేలు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :**



విపత్తు కారణంగా వరదలతో అతలాకుతలమైన బాధితులను ఆదుకునేందుకు బద్వేలు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి రూ.10లక్షల చెక్కును రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్‌కు అందజేశారు. ఉండవల్లిలోని మంత్రి నారాలోకేష్ నివాసంలో యువనేత రితేష్‌రెడ్డి ఆయనను కలిసి రూ.10లక్షల చెక్కును అందించారు. అనంతరం రితేష్‌రెడ్డి మాట్లాడుతూ విపత్తు కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తున్నారని, తనవంతు సహాయంగా రూ.10లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ప్రభుత్వం వారందరిని ఆదుకునే ప్రక్రియ వేగవంతం చేసి నష్టపరిహారం అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని రితేష్ పేర్కొన్నారు. ఇప్పటికే విరాళాలు వెల్లువెత్తాయని ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.

# పెట్రోలు బంక్‌కు గ్రహణం వీడింది

**బద్వేలు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :**



ఎన్నో రోజులుగా పెట్రోలుబంక్ ప్రారంభోత్సవానికి మోక్షం లేక రాజకీయ గ్రహణం పట్టడంతో వాయిదా పడుతూ వచ్చి గురువారం తో గ్రహణంవీడింది. ఎట్ట కేలకు టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త రితేష్‌రెడ్డి చేతుల మీదుగా పెట్రోలుబంక్ ప్రారంభించారు. 5 నెలల క్రితం పెట్రోలు బంక్ ప్రారంభానికి సిద్ధమైనప్పటికీ ఎన్నికల కారణంగా వాయిదా పడడం, ప్రభుత్వం మారడంతో రాజకీయ గ్రహణం పట్టి ప్రారంభానికి నోచుకోలేదు. అంతేకాకుండా వైసీపీ నాయకులు పెట్రోలు బంక్ సిద్ధం చేయడంతో ప్రారంభించాలని వైసీపీ పాలకవర్గం సిద్ధమైనప్పటికీ టీడీపీ నాయకులు అడ్డుతగులుతూ వచ్చారు. మున్సిపల్ మంత్రి నారాయణ చేతుల మీదగా ప్రారంబించాలని అనుకున్నప్పటికీ వాయిదా పడడం నేడు రవాణాశాఖామంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతులమీదు ప్రారంభించాలనుకున్నా ఆయన కూడా రాకపోవడంతో చివరికి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి ప్రారంభించారు. హెచ్‌పీసీఎల్, మున్సిపల్ శాఖ సంయుక్తంగా పెట్రోలు బంక్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచేందుకు పెట్రోలు బంక్ ద్వారా ప్రజలకు నాణ్యమైన పెట్రోలు అందించేందుకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ మాట్లాడుతూ ఈ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగిస్తారని, ప్రజలకు నాణ్యమైన పెట్రోలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు బొజ్జా రోశన్న, వెంగళరెడ్డి, దాదాన భూపాల్‌రెడ్డి, రాగిమాను ప్రతాప్‌కుమార్, వెంకటసుబ్బారెడ్డి, తుడిమెళ్ల వెంకటసుబ్బయ్య, సుధాకర్‌రెడ్డి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పవర్‌లిఫ్టింగ్‌లో ఆర్‌కె వ్యాలీ విద్యార్థులకు 16 పతకాలు



**వేంపల్లె, సెప్టెంబరు 19, ప్రభాతవార్త ః**

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో ఆర్.కె.వ్యాలీ విద్యార్థులకు 16 పతకాలు, రెండు టీమ్ ఛాంపియన్‌షిప్‌లు దక్కాయి. ఈ మేరకు గురువారం కళాశాలలో విద్యార్థులను అభినందించారు. ఆరు బంగారు, నాలుగు వెండి, 1 కాంస్య పతకంతో పాటు సబ్‌జూనియర్స్ బాలికల విభాగంలో మొదటిస్థానం టీమ్ ఛాంపియన్‌షిప్, సబ్‌జూనియర్స్ బాయ్స్ ద్వితీయస్థానంలో టీమ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నాయి. వీరి ఎంపిక పట్ల డైరెక్టరు గుప్తా, తదితరులు హర్షం వ్యక్తంచేశారు.




వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
|---|---|
| సుండుపల్లె, వాయల్పాడు, కలకడ, మొలకలచెరువు, గుర్రంకొండ, బి.కొత్తకోట | వల్లూరు, మైలవరం, కమలాపురం, సికెదిన్నె, బద్వేలు రూరల్, కలసపాడు, పోరుమామిళ్ల, బి.కోడూరు |

మీ పూర్తి బయోడేటాతో 20వ తేది శుక్రవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086

MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC-AUTONOMOUS INSTITUTION)
Madanapalle - 517325, Annamayya Dist., Andhra Pradesh

B.Tech Admissions Notification
Spot Admissions AY: 2024-25

A few seats are available in CSE, CAI, CSM, CSD, CSC, CST, ECE, EEE, MEC & CIV branches. The eligible Candidates are required to attend in person along with original certificates on 23-09-2024 at 10:00 AM. Admissions will be made as per the guidelines of APSCHE.

For Further details logon to www.mits.ac.in
Contact: 8712655132/8712655138/8712655134/9100601116